క్లుప్తంగా

షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

ముదిగుబ్బ: స్థానిక బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చంద్రకళ, రోషిణి, యజ్ఞేశ్వరి త్వరలో బాపట్ల జిల్లా చీరాలలో జరగనున్న సబ్ జూనియర్ స్టేట్ లెవల్ శాప్ షూటింగ్ బాల్ లీగ్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఇంచార్జి సెక్రటరీ పూల ప్రసాద్ తెలిపారు. హెచ్ఎం ఎలిజిబెత్, పీడీ రేఖ, ఉపాధ్యాయులు విద్యార్థులను మంగళవారం అభినందించారు.

నేడు గృహ సారథులతో సమావేశం

కదిరి అర్బన్: పట్టణంలోని దత్తగార్డెన్స్‌లో బుధవారం కదిరి మండల వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లతో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. అలాగే సాయంత్రం 4 గంటలకు కుమ్మరవాండ్లపల్లిలోని దారుస్సలామ్ ఫంక్షన్ హాల్‌లో కుమ్మరవాండ్లపల్లి 1,2, బ్రాహ్మణపల్లి, ఎగువపల్లి, మొటుకుపల్లి, బూరుగుపల్లి పంచాయతీల గృహసారథులతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

10 నిమిషాల్లో ముగిసిన కౌన్సిల్ మీట్

కదిరి: కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా అధ్యక్షతన మంగళవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశం కేవలం 10 నిమిషాల్లో ముగిసింది. ఒకరిద్దరు మినహా మిగిలిన కౌన్సిల్ సభ్యులెవ్వరూ తమ వార్డు సమస్యలను ప్రస్తావించలేదు. అజెండాలోని మాస్టర్ ప్లాన్ అంశం మినహా మిగిలిన అంశాలన్నీ ఆమోదిస్తూ ఏకవాక్య తీర్మానం చేశారు. త్వరలో ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు జరగనున్న దృష్ట్యా పట్టణంలో వాటి ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించకపోవడంపై పట్టణ వాసుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సిమెంట్ పంపిణీ

నల్లమాడ: మండలవ్యాప్తంగా ప్రభుత్వ పక్కా గృహాల లబ్ధిదారులకు మంగళవారం హౌసింగ్ ఏఈ వరుణ్ ఆధ్వర్యంలో సిమెంట్ పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, హేమనాథరెడ్డి సిమెంట్ బస్తాల పంపిణీని ప్రారంభించి సజావుగా జరిగేలా పర్యవేక్షించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చొరవతో మండలానికి తొలి విడతలో మూడు వేలకుపైగా పక్కాగృహాలు మంజూరైన విషయం తెలిసిందే. సిమెంట్ పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకున్న లబ్ధిదారులు వేల సంఖ్యలో గోడౌన్ వద్దకు చేరుకున్నారు. 310 మందికి 3,120 బస్తాలు సిమెంట్ పంపిణీ చేసినట్లు ఏఈ వరుణ్ తెలిపారు. కూపన్లు పొందిన వారికి బుధవారం కూడా సిమెంట్ పంపిణీ చేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు వనం శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

శుభకార్యం



కొత్తచెరువు: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ఆయూబ్‌ఖాన్ కుమారుడు సల్మాన్ ఖాన్ రిసెప్షన్ వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి, మాజీ రెస్కో ఎండీ దుద్దుకుంట వెంకటరామిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డెప్పరెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బడుగుల శ్రేయస్సే ధ్యేయం



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు మూర్తినేని ఈశ్వరమ్మ. తనకల్లు మండలం నారేవాండ్లపల్లిలో నివాసం ఉంటోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈశ్వరమ్మ కుటుంబానికి వైఎస్సార్ రైతు భరోసా రూ. 40,500, వైఎస్సార్ ఫించను కానుక రూ. 82 వేలు, వైఎస్సార్ నేతన్న నేస్తం రూ. 48 వేలు కలిపి మొత్తం రూ. 1,70,500 లబ్ధి చేకూరింది. మాలాంటి పేదోళ్లకు అండగా ఉన్న జగనన్నకే వచ్చే ఎన్నికల్లో ఓటు వేస్తానని ఈశ్వరమ్మ అంటోంది.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

• ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. మండల పరిధిలోని నారేవాండ్లపల్లి, గంగసానివారిపల్లి, చాపిరెడ్డిపల్లి, బండ్రేవారిపల్లి, ముత్యాలవారిపల్లి, తవళం గ్రామాలలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు ఎమ్మెల్యే గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాల ద్వారా ప్రతి కుటుంబం ఎంత మేరకు లబ్ధి పొందింది వివరిస్తూ అందుకు సంబంధించిన బుక్‌లెట్లను అందజేశారు. ఆయా గ్రామాలలో మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించాలని ప్రజలు కోరడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఇంటి స్థలం ఉన్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లను జారీ చేయాలన్నారు. వీధులలో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని లైన్‌మెన్‌కు సూచించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, సీఈసీ సభ్యుడు జక్కల ఆదిశేషు, జెడ్పీటీసీ జక్కల జ్యోతి, ఎంపీడీఓ పూల నరసింహులు, పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు జయప్రద, మాధవరెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున, ఆసుపత్రి డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు శ్రీనివాసులునాయుడు, దేశాయి శ్రీహరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

ముత్యాలవారిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్లను ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ టీఎఫ్ నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పూల నరసింహులు, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు టీ. పుల్లయ్య, మండల నాయకులు బయ్యపురెడ్డి, నాగవేణి, శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు కదిరిలో..

కదిరి: స్థానిక 7వ వార్డులో బుధవారం కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నారు.

వైద్యానికి అత్యంత ప్రాధాన్యత

కదిరి టౌన్: దేశంలోనే ఎక్కడా లేని విధంగా వైద్యానికి అత్యంత ప్రాధాన్యత కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తెలిపారు. కదిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన ఔషధ తనిఖీ అధికారి కార్యాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా కదిరి ప్రాంతంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ భవనాన్ని ప్రారంభించడం శుభపరిణామమన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి బాటలో సీఎం జగన్ నడుస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని మెరుగైన సేవలు అందించే విధంగా సీఎం ప్రణాళిక చేపట్టారన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రమేష్ రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, మెడికల్ స్టోర్స్ యజమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమ కాంతులు



యర్రగుంటలో లబ్ధిదారులకు పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గడప గడపలో సంక్షేమ కాంతులు వెల్లివిరిశాయని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని యర్రగుంటలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డితో కలిసి 'గడప గడపకూ మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గడప గడపకూ వెళ్తుంటే మహిళలు ప్రభుత్వంపై కృతజ్ఞత తెలుపుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అనేక పాట్లు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఏ ఒక్కటీ నెరవేర్చకుండా మోసగించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. టీడీపీ హయాంలో బడుగు బలహీన వర్గాల వారిని విస్మరించారన్నారు. జగనన్న వారిని అక్కున చేర్చుకొని పెద్ద పీట వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారం పొందాలన్న కాంక్షతో టీడీపీ, ప్రతిపక్ష పార్టీలు గిమ్మిక్కులు చేస్తున్నాయన్నారు.

రైతుల కళ్లలో ఆనందం..

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి సకాలంలో వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరిగి రైతుల కళ్లల్లో ఆనందం నిండిందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో ప్రతి చెరువుకూ నీళ్లు ఇచ్చామన్నారు. గతంలో 600 అడుగుల్లో నీళ్లు పడని ప్రాంతాల్లో ఇప్పుడు 200 అడుగుల్లోపే నీళ్లు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలో అన్ని చెరువులతో పాటు పేరూరు డ్యాంకు నీటిని అందించడంతో రైతులు పూర్తి సంతృప్తిగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, హౌసింగ్ ఏఈ దేవరకొండ రామ్మూర్తి, హెచ్ఓ రత్నకుమార్, ట్రాన్స్‌కో ఏఈ రమాదేవి, మరూరు సొసైటీ అధ్యక్షుడు కొండారెడ్డి, అగ్రి బోర్డ్ చైర్మన్ కేశవ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పసుపుల నరసింహగౌడ్, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆదినారాయణ, సర్పంచు గొల్ల అరుణమ్మ, స్థానిక నాయకులు సుదర్శన్ రెడ్డి, పుల్లా రెడ్డి, నారాయణ రెడ్డి, రామ్మోహన్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. రుషీంద్రుల కల్యాణోత్సవం





ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేదమంత్రోచ్చారణల నడుమ భద్రావతి భావనా రుషీంద్రుల కల్యాణ మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. మార్కెట్‌వీధిలోని మార్కెండేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై ఉత్సవ మూర్తులను ప్రత్యేక పూలతో అలంకరించారు. ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరై స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలీయ బహూత్తమ సంఘం అధ్యక్షుడు జక్కా చిన్న శింగరయ్య, ఉపాధ్యక్షులు జింకా రామంజినేయులు, గోలి నాగభూషణ, ప్రధాన కార్యదర్శి జింకా చిన్నప్ప, సహాయ కార్యదర్శి బోడగల శంకర్, కోశాధికారి పొరాళ్ల పుల్లయ్య, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేతిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తుల గ్రామోత్సవాన్ని వైభవంగా చేపట్టారు. బుధవారం వసంతోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పూజల్లో మున్సిపల్ కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, పద్మశాలీయ బహూత్తమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓంకారేశ్వరుని సేవలో కైలాసం పీఠాధిపతి

బత్తలపల్లి: బత్తలపల్లిలోని లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరున్ని కైలాసం పీఠాధిపతి కైలాసగిరిస్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఆయన ఆలయం చేరుకుని ఓంకారేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు కేశవస్వామి, ఆలయ ధర్మకర్త, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు స్వామివారిని ప్రత్యేకంగా ఆహ్వానించి, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో శివదీక్షాపరులతో స్వామివారు మాట్లాడారు.

కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం

రామగిరి: మండలాన్ని పార్టీలకతీతంగా అందరం కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, ఎంపీడీఓ ఆజాద్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో దుష్టపాలన కొనసాగేదన్నారు. ప్రస్తుతం మండలంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీకి చెందినవారేకావడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, కోఆప్షన్‌మెంబర్ ముజుబుర్ రహిమాన్, సర్పంచ్‌లు మీనుగ నాగరాజు, రాజేష్, నరేంద్ర, ఓబిరెడ్డి, రామ్మూర్తి, సిద్దన్న, చెన్నకేశవ రెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించండి

ముదిగుబ్బ: మండల ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎంపీపీ ఆదినారాయణ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న సమ్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు పరష్కరిస్తూ గ్రామీణులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు వెంకట్‌రెడ్డి, క్రిష్ణమ్మ, జెడ్పీటీసీ తిరుమలబాయి, ఎస్‌ఐ హేమంత్‌కుమార్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు రుణపడి ఉంటాం



సీఎం చిత్రపటంతో కాంట్రాక్టు లెక్చరర్లు



అమడగూరు: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఒప్పంద అధ్యాపకులు

అమడగూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒప్పంద అధ్యాపకులు పేర్కొన్నారు. మంగళవారం అధ్యాపకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వివిధ రకాల సాకులు చూపుతూ ఒప్పంద అధ్యాపకుల వేతనాలను 10 నెలలు మాత్రమే ఇచ్చేవని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేవలం ఒకరోజు విరామంతో 12 నెలల వేతనాలను ఇచ్చేలా జీఓ జారీ చేయడం హర్షణీయమన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటుగా ఒప్పంద అధ్యాపకులకు కూడా పీఆర్సీతో కూడిన జీతాలను ఇస్తున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకులు రఘునాథరెడ్డి, షానవాజ్, ఇందాదుల్లా, సూర్యప్రకాష్, ఎల్లప్ప, జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో..

కదిరి: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని కాంట్రాక్టు లెక్చరర్లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వారంతా సీఎం చిత్రపటం ఏర్పాటు చేసి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. సీఎంతో పాటు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్, ఇంటర్ బోర్డు కమిషనర్ శేషగిరిరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు కె.మహమ్మద్ ఇక్బాల్, క్రిష్ణయ్య, గంగప్ప, రామయ్య, రమణ, రవి పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పాలనలోనే అందరికీ సంక్షేమం

కనగానపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న చేదోడు లబ్ధిదారులతో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాల అమలు కోసం ఒక క్యాలెండర్ ప్రకటించి, ప్రతి నెలా 2, 3 పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం మండలంలో జగనన్న చేదోడు పథకం కింద 145 మంది లబ్ధిదారులకు రూ.14.5 లక్షలు మంజూరైందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఈఓఆర్డీ అనిల్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, నాయకులు నాగముని, అంకె గోపాల్, అశోక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాలను పరిరక్షిద్దాం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లింగం నిర్మల

ధర్మవరం: ధర్మవరం మున్సిపాలిటీ స్థలాలను పరిరక్షించడంలో కౌన్సిలర్ల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సంవత్సర కాలంలోనే కాయగూరల మార్కెట్ కాంప్లెక్స్‌ను నిర్మించడంలో ఎమ్మెల్యే ఎనలేని కృషి చేయడం గర్వించదగ్గ విషయమని, ప్రజలను అభివృద్ధి బాటలో నడపడంలో ఎమ్మెల్యే కృషికి కౌన్సిలర్లు అభినందనలు తెలపాలని వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు సభలో తెలిపారు. మున్సిపల్ స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని చైర్‌పర్సన్ తెలపగా కమిషనర్ మల్లికార్జున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటింటా చెత్త సేకరణ ఆటోలు సరిగా రావడంలేదని పలువురు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. వైస్ చైర్మన్‌లు భాగ్యలక్ష్మి, నాగరాజు, కౌన్సిలర్లు తదితరులున్నారు.

3న ఎంపీపీ ఎన్నిక

చెన్నేకొత్తపల్లి: మండల పరిషత్ ప్రాదేశిక అధ్యక్షురాలు (ఎంపీపీ) ఎన్నిక ఈ నెల 3న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అశోక్ నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో జరగనున్న సమావేశానికి ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా

ధర్మవరం: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ త్రోబాల్ అండర్-14 విభాగంలో యశోద పాఠశాల విద్యార్థిని పోషిత ప్రతిభ చూపి 2వ స్థానంలో నిలిచిందని యశోద పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్‌లు తెలిపారు. స్థానిక యశోద పాఠశాలలో మంగళవారం విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

అన్నదమ్ముల ఘర్షణ

బత్తలపల్లి: ఇల్లు కట్టుకునే విషయంలో అన్నదమ్ముల మధ్య మంగళవారం ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ టీవీ శ్రీహర్ష తెలిపారు. మండలంలోని ఎం.చెర్లోపల్లికి చెందిన చిట్రా గంగప్ప, ఓబిలేసు, లక్ష్మీనారాయణ అన్నదమ్ములు. వీరిలో గంగప్ప ఇంటి నిర్మాణానికి పునాది ఎత్తు కట్టుకున్నారు. ఇందులో తనకు కూడా వాటా ఉందని తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. దాడులు చేసుకున్నారు. పోలీసుస్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. గంగప్ప ఫిర్యాదు మేరకు లక్ష్మీనారాయణ, ఓబిలేసుపైన, ఓబిలేసు ఫిర్యాదుతో గంగప్ప, లక్ష్మీదేవి, మహేష్‌పై కేసులు నమోదయ్యాయి.

పంట రుణాలను రెన్యువల్ చేసుకోండి

తనకల్లు: స్థానిక ఏడీసీసీ బ్యాంక్ పరిధిలో గల పీవీకే పల్లి, టీ. సదుం సొసైటీలోని రైతులందరూ పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సీఈఓలు సుధాకరాచారి, సుబ్బిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అమడగూరు: ఓడీ చెరువు ఏడీసీసీ బ్యాంకు పరిధిలోని అమడగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో క్రాప్‌లోన్ తీసుకున్న రైతులు వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని ఆ బ్యాంకు సీఈఓ పద్మనాభరావు పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలకు వెళ్లి ఒన్‌బీ, ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం జెరాక్స్ ప్రతులతో పాటుగా 4 పాస్‌ఫోటోలు తీసుకుని సంప్రదించాలన్నారు.

నల్లమాడ: స్థానిక సహకార సంఘంలో పంటరుణాలు రెన్యూవల్ కార్యక్రమం చేపట్టనున్నట్లు సహకార సంఘం అధ్యక్షులు ఏ.గంగిరెడ్డి, సీఈఓ బీ.కేశవులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేయించుకోవాలన్నారు.

తీరిన తాగునీటి సమస్య

కదిరి అర్బన్: ముష్టిపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సర్పంచ్ శాంతాబాయ్ పరిష్కరించారు. రూ. 1.50 లక్షలతో నూతన పంప్‌సెట్, స్టార్టర్, కేబుల్, పైపులు వేసి సమస్యను పరిష్కరించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులున్నారు.

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

ధర్మవరం అర్బన్: సబ్ డివిజినల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేశారు. కమిటీలో ఆర్డీఓ తిప్పేనాయక్, డీఎస్పీ, ఎంపీడీఓ, తహసీల్దారు, ఎస్సీ కమ్యూనిటీకి చెందిన ఒకరు, స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి ఒకరు చొప్పున మొత్తం 11 మందితో కమిటీ ఉంటుందన్నారు.

వీల్‌చైర్ల వితరణ

ధర్మవరం అర్బన్: స్థానిక రైల్వేస్టేషన్‌లో టీటీఈగా పదవీ విరమణ చేస్తున్న వెంకట్రాముడును మంగళ

సంక్షిప్త వార్తలు

వారం స్టేషన్‌లో సత్కరించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ డీఓఎం బాలాజికిరణ్, స్టేషన్ మేనేజర్ నరసింహనాయుడు, సీటీటీఐ ఇన్‌చార్జ్ జైపాల్ హాజరై వెంకట్రాముడును సత్కరించారు. అనంతరం రైల్వేస్టేషన్‌కు రెండు వీల్‌చైర్లను అందించారు.

వాహనాలకు వేలంపాట

ఎన్‌పీకుంట: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం 8 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోకు సెబ్ సీఐ రామ్మోహన్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. రూ.3,10,340 ఆదాయం వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

రూ 8.99 లక్షల ఆదాయం

అమడగూరు: అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మంగళవారం నిర్వహించిన వేలం ద్వారా ప్రభుత్వానికి రూ 8.99 లక్షల ఆదాయం వచ్చినట్లు ఎస్‌ఐ వెంకటనారాయణ పేర్కొన్నారు.

విరాళం

తలుపుల: బండ్లపల్లిలో నిర్మించిన ఓబుళేశ్వరస్వామి ఆలయంలో త్వరలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి మంగళవారం తలుపుల ఉపసర్పంచ్ డీకే బాబు రూ.50 వేలు అందించినట్లు కమిటీ పెద్దలు సూర్యనారాయణరెడ్డి, ఓబులరెడ్డి, క్రిష్టారెడ్డి తెలిపారు.

కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం

నల్లమాడ: పాతబత్తలపల్లి సచివాలయంలో రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహనా సమావేశం నిర్వహించారు. సీహెచ్ఓ రామాంజులు మాట్లాడుతూ కుష్టువ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను తెలియజేశారు. సర్పంచ్ మాసే రెడ్డెమ్మ, సూపర్‌వైజర్లు మంజులతదితరులున్నారు.

అవార్డు గ్రహీతలకు అభినందనలు

కనగానపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డులు పొందిన ఐఈఆర్టీ ఉపాధ్యాయుడు జగదీష్, ఎంఈఓ కార్యాలయ అకౌంటెంట్ రాజేష్‌బాబును ఎంఈఓ అరుణమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద మంగళవారం సమావేశం ఏర్పాటుచేసి అవార్డు గ్రహీతలను సన్మానించారు.

మహిళా జట్టు విజయంపై సంబరాలు

ధర్మవరం: ఇండియా మహిళల అండర్-19 టీ 20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్డీటీ క్రీడా మైదానంలో క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డె బాలాజి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు శేషు, పృథ్వీ, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

3న చేపల చెరువు వేలం

ఓడీ చెరువు: గొరావుపురం చేపల చెరువుకు ఈ నెల 3న వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి ప్రకాష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాల్గొనదలచిన ధరావత్తు చెల్లించాలన్నారు.

ధర్మవరం రూరల్: మల్కాపురం చెరువులో చేపల పెంపకానికి శుక్రవారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి యల్లప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఎంహెచ్ఓ

కదిరి అర్బన్: కాళసముద్రం గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా వైద్యాధికారి ఎస్‌వీ కృష్ణారెడ్డి సందర్శించారు. విద్యార్థులను పట్నం వైద్య సిబ్బంది రోజూ గమనించాలని సూచించారు. ఏడీఎం హెచ్ఓ ఐనోద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ గుడెసెల తొలగింపు

ఓడీ చెరువు: సుందరయ్యకాలనీ సమీపంలో అక్రమంగా వేసుకున్న గుడెసెలను మంగళవారం తహసీల్దార్ శ్రీధర్,ఏఎస్‌ఐ కిషోర్‌రెడ్డి తొలగింపచేశారు. ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇనగలూరు గ్రామానికి చెందిన అర్హులైన వారికి మాత్రమే ఇక్కడ పట్టాలు ఇస్తామన్నారు.

ఉపాధిహామీ పనులు నాణ్యతగా చేపట్టాలి

కనగానపల్లి: ఉపాధిహామీ పనులను నాణ్యతగా చేపట్టాలని డ్వామా పీడీ వి. రామాంజనేయులు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని మామిళ్లపల్లిలో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఏపీఓ సుధాకర్ తదితరులున్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

చెన్నేకొత్తపల్లి: నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో మంజూరైన పక్కా గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ శంకర్ లాల్ నాయక్ సూచించారు. మంగళవారం ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నరసింగరాయనిపల్లిలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి నిర్మాణాలు పూర్తి చేసి, సొంతింటి కల నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్ నాయక్, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, హౌసింగ్ ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఇబ్బందుల్లేకుండా చర్యలు

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి నగర పంచాయతీలో రాయలవారిపల్లి ప్రజలకు రహదారి ఇబ్బందులు లేకుండా చూస్తామని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి పేర్కొన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపడుతున్న రోడ్డు పనులను చైర్మన్ తంగ ఓబుళపతి మంగళవారం అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు చెన్నక్రిష్ణ, సోముశేఖర్ తదితరులు పాల్గొన్నారు.